క్లుప్తంగా

ఎస్పీని కలిసిన మైనింగ్ ఏడీ


ఎస్పీ బాలస్వామిని సన్మానిస్తున్న జయరాజ్

పాపన్నపేట(మెదక్): మెదక్ జిల్లా నూతన ఎస్పీ బాలస్వామిని బుధవారం మైనింగ్ ఏడీ జయరాజ్ ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మెదక్‌లో అడిషనల్ ఎస్పీగా పనిచేసిన బాలస్వామి అచిరకాలంలో తిరిగి పదోన్నతిపై మెదక్ ఎస్పీగా రావడం సంతోషకరమన్నారు. అదనపు ఎస్పీగా ఉన్నప్పుడు అన్ని శాఖల అధికారులతో స్నేహపూర్వకంగా ఉండే వారన్నారు. ఆయన వెంట మహిపాల్‌రెడ్డి ఉన్నారు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర


గూడూర్‌లో కేంద్ర పథకాలపై అవగాహన కల్పిస్తున్న అధికారి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. గూడూర్, మల్లుపల్లి, తదితర గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని వల్లూర్ గ్రామంలో, సంకాపూర్ తండాలో వికసిత్ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. సర్పంచ్ ఆనందాస్ మహేశ్వరి, ఏఈఓ విజృంభణ, నోడల్ అధికారి భూషణ్, బీజేపీ నాయకులు సత్యపాల్‌రెడ్డి, గోవింద్, నరేశ్, నరేందర్ పాల్గొన్నారు. వికసిత్ భారత్ నిర్వహించారు. సర్పంచ్ భూలక్ష్మి, వికసిత్ భారత్ నోడల్ అధికారి, ఏపీజీవీబీ మేనేజర్ అశోక్, ఎఫ్ఐసీ ఆఫీసర్ మోహన్‌రావు, డాక్టర్ సాయికుమార్ పాల్గొన్నారు.

వసతులు కల్పించండి


నర్సింగ్‌హోమ్‌ని పరిశీలిస్తున్న విజయనిర్మల

శివ్వంపేట(నర్సాపూర్): నర్సింగ్‌హోమ్‌లో రోగులకు పూర్తిస్థాయి వసతులు కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయనిర్మల అన్నారు. బుధవారం శివ్వంపేటలోని నర్సింగ్‌హోమ్, ల్యాబ్‌ని పరిశీలించారు. శ్రీ సాయి నర్సింగ్ హోమ్‌కు పూర్తిస్థాయి అనుమతులు కోరుతూ నిర్వాహకులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ హోమ్‌ని ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం నర్సింగ్ హోమ్ తాత్కాలిక అనుమతులతో నడుస్తుందని పూర్తిస్థాయి అనుమతులకు మరిన్ని వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది దిగంబర్, తదితరులు ఉన్నారు.

ఆశ్రమంలో ఆరాధనోత్సవాలు


ఆశీస్సులు తీసుకుంటున్న మదన్‌రెడ్డి

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఆశ్రమంలో శ్రీ కృష్ణనంద సరస్వతీ స్వామివారి ఆరాధన ఉత్సవాల రెండో రోజు బుధవారం శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీస్వామి ఆశీస్సులను తీసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ మంజుల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, చంద్రశేఖర్ రెడ్డి, కాశీనాథ్ ఉన్నారు.

మంత్రిని కలిసిన శ్రీకాంత్‌రెడ్డి


మంత్రి కొండా సురేఖతో శ్రీకాంత్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా బుధవారం హైదరాబాద్‌లో మంత్రి కార్యాలయంలో కలిసినట్లు ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖను సన్మానించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయి అభివృద్ధికి పాటుపడతానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సరుకుల స్టాక్‌లో వ్యత్యాసం

- అంగన్‌వాడీ కేంద్రంలో చీకట్లో బోధన
- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీపీ స్వరూపరెడ్డి


ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీపీ స్వరూప

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మెల్లూర్, పెద్దాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఎంపీపీ స్వరూపరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెల్లూర్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తరగతి గదుల కిటికీలను ఫ్లెక్సీలతో పూర్తిగా మూసేసి చిమ్మ చీకట్లో బోధన కొనసాగించడంపై హెచ్‌ఎం వెంకటరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ సుభాషిణిపై మండిపడ్డారు. వెలుతురు లేని గదుల్లో బోధన చేయడం వల్ల విద్యార్థులకు కంటి సమస్యలు తలెత్తితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ ప్రశ్నించారు. పాఠశాలలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ చాలా తక్కువగా ఉందని వచ్చే ఏడాదిలోపు సంఖ్యను పెంచాలంటూ హెచ్‌ఎంకు సూచించారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఇక అంగన్‌వాడీ కేంద్రంలో ఎంపీపీ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేస్తుండగా.. కొందరు విద్యార్థుల అటెండెన్స్ వేయడానికి ప్రయత్నించిన టీచర్ సుభాషిణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్‌లో ఉన్న వివరాలకు, కేంద్రంలో నిల్వ ఉన్న సరుకులకు మధ్య వ్యత్యాసం ఉందన్నారు. రిజిష్టర్‌లో ఉన్న వివరాలకంటే 8 కిలోల కందిపప్పు, సుమారు 72 కోడిగుడ్లు తక్కువగా ఉండడంతో పాటు బాలామృతం నిల్వలోనూ తేడా ఉండడాన్ని గమనించి విస్మయం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో సరుకులు పక్కదారి పట్టడంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఎంపీపీ వెంట వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీఓ విఘ్నేశ్వర్, ఎంపీటీసీ బాబు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎరువుల కొనుగోలుకు ఆధార్ తప్పనిసరి

ఏడీఏ విజయలక్ష్మి


పాపన్నపేటలో డీసీఎంఎస్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ

పాపన్నపేట(మెదక్): ఎరువులు కొనుగోలు చేయాలంటే ఆధార్ కార్డు తప్పనిసరి అని ఏడీఏ విజయలక్ష్మి స్పష్టం చేశారు. బుధవారం పాపన్నపేట డీసీఎంఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల ఆధార్ నంబర్ ఈ పాస్ మిషన్‌లో నమోదు చేసిన తర్వాతనే ఎరువులు విక్రయిస్తారని చెప్పారు. తద్వారా ఎరువులు పక్కదారి పట్టకుండా చూడొచ్చని అన్నారు. ఎరువుల విక్రయ నిర్వాహణను క్రమబద్ధం చేయడానికి ఇటీవల ప్రభుత్వం(ఫైప్స్) ఫర్టిలైజర్ ఇన్‌వెంటరీ వెరిఫికేషన్ సిస్టం అమల్లోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా వ్యవసాయ అధికారులు వారానికి 10 ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేస్తారని అన్నారు. ఫర్టిలైజర్ డీలర్లు ప్రతీ విక్రయాన్ని ఈ పాస్ మిషన్‌లో నమోదు చేయాలని సూచించారు. మిషన్ ప్రకారం వాస్తవ స్టాక్ ఉండేలా చూడాలని కోరారు. ఈ విధానం ద్వారా ఎరువుల వినియోగం ఆన్‌లైన్‌లో స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. రైతులు అనవసరంగా ఎక్కువ ఫర్టిలైజర్, క్రిమి సంహారక మందులు వినియోగించి పంటలను కలుషితం చేయొద్దని కోరారు. వ్యవసాయ అధికారుల సూచన మేరకే ఎరువులు వాడాలని సూచించారు. ఆమె వెంట పాపన్నపేట వ్యవసాయ అధికారి కృష్ణ ఉన్నారు.

కనుల పండువగా పడిపూజ


ఇరుముడితో అయ్యప్ప స్వాములు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పోతులబోగూడ గ్రామంలో బుధవారం అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో గురుస్వాములు పడిపూజ చేశారు. అనంతరం ఇరుముడి పూజ చేపట్టి దీక్షాపరులు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల గురుస్వాములు, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, సర్పంచ్ హరికిషన్, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రగౌడ్, తదితరులు ఉన్నారు.


శబరిమలకు వెళ్తున్న స్వాములు

శబరిమలకు స్వాములు

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేట నుంచి బుధవారం 22 మంది అయ్యప్ప స్వాములు శబరిమలకు తరలి వెళ్లారు. సుమారు 40 రోజుల దీక్షల తర్వాత అయ్యప్ప స్వామి ఆలయంలో గురుస్వామి కృష్ణస్వామి అయ్యప్ప స్వాములకు ఇరుముడి వేసి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం శబరిమలకు వెళ్లారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు హాజరయ్యారు. సురేందర్ సింగ్ స్వామి అన్నదానం నిర్వహించారు.

12న సీజ్ చేసిన ఇసుక వేలం

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ పట్టణ శివారులోని అనుమతి లేకుండా డంప్ చేసిన 140 టన్నుల ఇసుకను గుర్తించి సీజ్ చేశారు. ఈ ఇసుకను 12న వేలంపాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించే ఇసుక బహిరంగ వేలం ఆసక్తి గలవారు హాజరు కావాలన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

హవేళిఘణాపూర్(మెదక్): మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీరామ్ తెలిపారు. ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొనాలని వారు తెలిపారు.

వరినాటుకు ముందు పీఎస్‌బీ వాడాలి


నార్సింగిలోని సంకాపూర్‌లో వరిపంటను పరిశీలిస్తున్న ఏడీఏ వసంత సుగుణ


హవేళిఘణాపూర్(మెదక్): వరి పొలాన్ని పరిశీలిస్తున్న డీఏఓ గోవింద్

చిన్నశంకరంపేట(మెదక్): వరినాటుకు ముందుగానే దుక్కిలో బ్యాక్టీరియా జీవన ఎరువులు (పీఎస్‌బీ) వినియోగించినట్‌లైతే వరి సాగుకు భూమి అనుకూలంగా మారుతుందని రామాయంపేట డివిజన్ వ్యవసాయ అధికారి వసంత సుగుణ పేర్కొన్నారు. నార్సింగి మండలంలోని సంకాపూర్ గ్రామంలో వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ.. పీఎస్‌బీ వినియోగించడం ద్వారా భూమి సారవంతంగా మారడంతో పాటు భాస్వరం నిల్వలను కరిగించి వరి మొక్కలకు రసాయనాలు అందేలా అనుకూల పరిస్థితిని కల్పిస్తుందన్నారు. దీనితో పాటు తదుపరి వేయాల్సిన పాస్ఫేట్ రసాయనం తగ్గించుకోవచ్చన్నారు. ఇంకా వరినాట్లు మొదలు పెట్టని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు పాటించినట్‌లైతే సాగుకు వినియోగిస్తున్న రసాయనాల ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా పంటల సాగు వివరాల నమోదుపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దివ్య పాల్గొన్నారు.

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని శమ్నాపూర్ గ్రామంలో వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వరికి చీడపీడలు ఆశించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. రైతులు తమ పంట పొలాలకు చీడపీడలు ఆశించినట్లైతే తమ సిబ్బందిని సంప్రదిస్తే తగిన సలహాలు, సూచనలు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్,రైతులు రాజు, రామస్వామి, రాజయ్య తదితరులు ఉన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ఫోకస్ పెట్టండి

- నాణ్యమైన విద్యను అందించాలి
- ఎంఈఓ బుచ్చానాయక్


తూప్రాన్ బాలికల ఉన్నత పాఠశాలలో సూచనలిస్తున్న ఎంఈఓ బుచ్చానాయక్

తూప్రాన్: చదువుల్లో వెనకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ఫోకస్ పెట్టాలని ఎంఈఓ బుచ్చానాయక్ అన్నారు. తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రత్యేక తరగతులు ఉదయం 8:30 గంటల నుంచి 9:30 వరకు, సాయంత్రం 4:45 నుంచి 5:30 వరకు కొనసాగాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో వెనకబడిన వారిని గుర్తించి నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు.

వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

కౌడిపల్లి(నర్సాపూర్): పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులందరూ అంకిత భావంతో కృషి చేయాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం రాధాకృష్ణ తెలిపారు. బుధవారం కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులను ఏబీసీ గ్రూపులుగా ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులు వారికి ప్రత్యేకంగా విద్యాబోధన చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతుల ద్వారా చదువులో వెనకబడిన విద్యార్థులకు మెలకువలు నేర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎస్టీయూ టీఎస్ – 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎస్టీయూ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నందయ్యగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, రమావత్ శంకర్, నందయ్యగారి ఆనంద్, సుధీర్, వెంకటేశం, కుమార్, విఠల్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్‌గౌడ్, సిద్ధిరాములు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయోధ్య అక్షింతల పంపిణీ


శివ్వంపేట(నర్సాపూర్): ఉసిరికపల్లిలో అక్షింతల ఊరేగింపు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం అయోధ్య రామ మందిర అక్షింతలను పంపిణీ చేశారు. గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలనంతరం రామ కీర్తనలతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా అక్షింతలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, హిందు భక్తులు, గ్రామస్తులు ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో శ్రీ రామక్షేత్ర తీర్థ అక్షింతల పంపిణీ కొనసాగుతోంది. పెద్దశంకరంపేటలోని ఆయా కాలనీలలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ నెల 22న ఆయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణప్రతిష్ఠ సందర్భంగా అక్షింతల పంపిణీ చేస్తున్నారు. ఆ రోజున ప్రతీ ఇంటిలో 5 దీపాలు వెలిగించాలని కోరారు.

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో శ్రీరామతీర్థ ట్రస్ట్ సభ్యులు ఇంటింటికీ తిరిగి అయోధ్య అక్షింతలను అందించారు. బుధవారం నార్సింగి పట్టణంలో అక్షింతలను అందించిన వారిలో శ్రీరామతీర్థ ట్రస్ట్ బాధ్యులు అయ్యవారి అంజనేయులు, సత్యపాల్‌రెడ్డి, దొంతి స్వామి, గుర్రాల దాసు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని పాంపల్లిలో అయోధ్య అక్షింతలను ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికీ పంపిణీ చేశారు.

చేగుంటలో..

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటలో అయోధ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యవాహ సురేష్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గణేశ్‌రవికుమార్, విజయ, శ్రీనివాస్, లలిత, వనిత, పద్మబాయి, బబిత, సంగీత, రవి, వీరలాల్, హిరోజ్ తదితరులు పాల్గొన్నారు.


చేగుంటలో..


పెద్దశంకరంపేటలో అక్షింతల పంపిణీ


కౌడిపల్లి(నర్సాపూర్): పాంపల్లిలో..

సంక్షిప్త వార్తలు

◆ **మండల తపస్ నూతన కమిటీ ఎన్నిక**

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట మండల తపస్(తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా గుజ్జరి రవి, ప్రధాన కార్యదర్శిగా కొండల్‌లు ఎన్నికైనట్లు జిల్లా తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. కాగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కమిటీ సభ్యులు సునార్ రమేశ్ ఎన్నికల అధికారిగా పర్యవేక్షించారు. తమను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎంపిక చేసిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు రవి, కొండల్‌లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అల్లాదుర్గం మండలాధ్యక్షుడు గురుచరణం పాల్గొన్నారు.

◆ **రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి**

కౌడిపల్లి(నర్సాపూర్): కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ వచ్చి ఇప్పటి వరకు రైతుబంధు రాని రైతులు రైతుబంధు కోసం ఈనెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓలు రాజశేఖర్‌గౌడ్, సృజన బుధవారం తెలిపారు. కౌడిపల్లి వ్యవసాయ కార్యాలయం వద్ద పలువురు రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు.

◆ **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పాంబండ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ దుర్గప్రసాద్ తెలిపారు.

◆ **ప్రజాపాలన డేటా ఎంట్రీల పరిశీలన**



రామాయంపేట(మెదక్): రామాయంపేట ఎంపీపీ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని బుధవారం మెదక్ ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్ పరిశీలించారు. తహసీల్దార్ రజనీకుమారి, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీఓ గిరిజారాణి, అధికారులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): దరఖాస్తులను తప్పులు లేకుండా ఆన్‌లైన్ చేయాలని ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వరం అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలనకు సంబంధించిన దరఖాస్తు డేటా ఎంట్రీని ఆర్డీఓ పరిశీలించారు.

◆ **ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధన**

కౌడిపల్లి(నర్సాపూర్): పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక విద్యాబోధన చేస్తున్నట్లు జిల్లా సీఎంఓ (కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్) సతీష్‌కుమార్ తెలిపారు. బుధవారం కౌడిపల్లి పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యాబోధనతో పాటు ఎంఆర్‌సీలో జరుగుతున్న ఫిజియో థెరపీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 80 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించినట్లు చెప్పారు. వీరికి ప్రత్యేకంగా ఆట పాటల ద్వారా విద్యబోధన చేస్తామన్నారు. దివ్యాంగులు వివరాలు యూడైస్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సర్వేశ్వర్, ఐఈఆర్‌పీ అఖిల, ఫిజియో థెరపిస్ట్ స్వప్న, సీఆర్‌పీ ఆంజనేయులు పాల్గొన్నారు.

◆ **గీతా స్కూల్లో సైన్స్ ఎక్స్‌పో**

తూప్రాన్: పట్టణంలోని గీతా స్కూల్‌లో బుధవారం నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో విశేషంగా ఆకట్టుకుంది. ప్రాథమిక స్థాయి విద్యార్థులు సృజనాత్మకంగా తయారు చేసిన భిన్న రకాల ప్రాజెక్టులు తల్లిదండ్రులను ఆలోచింపజేశాయి. ఈ ప్రాజెక్టుల్లో సోలార్ సిస్టమ్, పౌష్టికాహారం, కరెన్సీ, కొలతలు, కోణాలతో పాటు తెలుగు, హిందీ భాషలకు సంబంధించిన భాషాంశాలను సైతం విద్యార్థులు స్వయంగా తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



◆ **సీపీఎస్‌ను రద్దు చేయండి**

చిన్నశంకరంపేట(మెదక్): ఉపాధ్యాయ ఉద్యోగులకు మేలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే సీపీఎస్ పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ్‌కుమార్, హరిబాబు కోరారు. బుధవారం జెడ్పీపాఠశాలలో పీఆర్‌టీయూ క్యాలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం దీప్లారాథోడ్, పీఆర్‌టీయూ నాయకులు విశ్వనాథం, శ్రీకాంత్, నాగరాజు, మంగ, మాలతీ, చంద్రం పాల్గొన్నారు.

◆ **క్యాలెండర్ ఆవిష్కరణ**

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని చిల్వెర జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో బుధవారం పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను కాంప్లెక్స్ హెచ్‌ఎం ధనుంజయ్య, పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు జనార్దన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు లక్ష్మణ్, నర్సింలు, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి రంజానాయక్, కిష్టయ్య, నాగరాజు, సత్యనారాయణ, అశోక్, రాజు, దుర్గాగౌడ్, శిల్ప, సవిత, హేమలత, సుధాకర్ పాల్గొన్నారు.

◆ **మైనంపల్లి పుట్టిన రోజు వేడుకలు**

పాపన్నపేట(మెదక్): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఏడుపాయల్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వనదుర్గమ్మకు హన్మంత్‌రావు పేరిట ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోవింద్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు రమేష్, ఏడుపాయల మాజీ చైర్మన్లు ఉన్నారు.

◆ **సన్మానం**



రేగోడ్(మెదక్): మండలంలోని గజ్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆ సంఘం మండలాధ్యక్షుడు అంజుబాబు ఆవిష్కరించారు. అనంతరం గజ్వాడ కాంప్లెక్స్ హెచ్‌ంగా పనిచేసి బదిలీపై వెళ్తున్న నర్సింహారెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో దేవనూర్ పాఠశాల హెచ్‌ఎం అశోక్, పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి విజయకుమార్, జిల్లా బాధ్యులు వెంకన్న, మండల బాధ్యులు హబీబ్, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.